# ఇస్కూలు



కె. శ్రీ వెంకట్

**''అయ్యో ! ఇదేంటి పెద్దమ్మా, సూర్యుడేమో బారెడు పొద్దెక్కేసాడు. బాబును ఇంకా లేపలేదా ? ఈ పొద్దు ఆన్ని స్కూల్లో జేర్పించాలంటిరి. ఇలాగైతే నేనిక స్కూలు కెళ్ళినట్టే'' అంటూ అరుగుపై చతికిలబడ్డాడు చినసామి.**

''నేనేం జేతు(నా. ఆడికీ అదిగో ఆ బ్రతె కన్నా గట్టిగా అరిచి కూతలెడుతున్నా. ఆడు గనక లేసాడంటే. ఇక నా వల్లగాదు. ఆడబ్బరానీ. ఆయనే జూసుకొంటాడు.'' -

మాటల్లోనే వచ్చేసాడు రాయన్న.

''ఏటే ఏటీ తెల్లారేకాడికి నా మీద కాలు దువ్వుతున్నావ్ ?''

''నిన్నేమీ అన్లేదుగానీ, నీ కొడుకును లేపు. అదిగాదుయ్యా, నిప్పుంతా ఆన్ని అది చదివిస్తా, ఇది చదివిస్తానని తెల్లారేకాడికి యాడికి బోయినావ్ ? ఆ !'' అంది చిన్నక్క.

''అవునేవ్, మర్చేబోయినా. రామాయణమంతా యిని కడకు రామునికి సీతేమవుద్ది అన్నాట్ట వెనకటికెవడో. ఆ డెవుడో న బోటోడే. ఆలాగా రాత్రంతా ఆన్ని స్కూల్లోవేసి చదిసించాలని మాట్లాడి తెల్లారేకాడికి నా పాటికి నే బోతాను. అయినా నేనేం జేతున్జెప్పు. తెల్లారురూముకాడ కునుకు దీస్తున్నానా, ఆ బాపయ్య లేడూ, ఎవుడు దిగవీధిలోని కడప టింటోడు, ఆడొచ్చి రాయన్నా నీ క్రావు ముకుదాడు దెంచుకొని ఆ వాగులో పరుగెడుతుంది. నాకు జిక్కలేదు. అయిన గుర్రం రౌతుకు లొంగుతుంది గానీ అందరికీ లొంగుతుందా, అలా నీ క్రావు నీకు దప్ప యింగెవ్వరికీ లొంగదాయె. బేగి పో అన్నాడు. సరేని దాన్ని లాక్కొచ్చి కట్టేసరికి ప్రాణం పోయినంత పనయింది. ఈ గలాటాలో అసలు విషయం కాస్తా మర్చేబోయా !'' అని పొద్దువంక జూస్తూ కుక్కి మంచం దగ్గరకెళ్ళాడు రాయన్న.

''బాబూ, రేయ్ బాబూ ! లే నాన్నా లే ! పొద్దు జూడు యాడికెక్కిందో, ఈయాల స్కూలు కెళ్ళొద్దూ. లే'' అని బాబు వీపుమీద తట్టాడు రాయన్న.

బాబు లేవలేదు.

''రేయ్, లేరా బాబూ లే'' మళ్ళీ బుజ్జగించాడు రాయన్న.

''నేను రాను బోయ్యా'' అని అటు వత్తిగిలి పడుకున్నాడు బాబు.

''పెదనాన్నా, నాకు టైమవుతోంది. నేను బోతున్నానుగానీ, నువ్వాన్ని యింకాసేపు అలాగే బుజ్జగించి పిల్చుకురా'' అంటూ పరిగెత్తాడు చినసామి.

''నానా బుజ్జీ అలా సూడు, ఆదుగూడ ఎల్లాడు. లే. ఇయ్యాల నిన్ను స్కూల్లో జేర్పించాలని జెప్పలేదూ ? లే నానా.'' వినుక్కుంటూ మళ్ళీ పిలిచాడు రాయన్న.

''పోయ్యా తెల్లారేకాడికి'' అని మళ్ళీ ఇటు తిరిగి బోర్లా పడుకున్నాడు బాబు.

కోపమొచ్చేసింది రాయన్నకు.

''ఒసేవ్ ఆ ములుగర్ర యిలా తే, ఆ క్రావుమ హోలు కొచ్చేసరికి సగం ప్రాణం పోయింది. ఆ మిగులుండే ప్రాణం కాస్తా ఈడు దీసేస్తున్నాడు. బేగ్గా రాయే'' పెళ్ళాన్ని కేకేసాడు రాయన్న.

చిన్నక్క అక్కడుంటేగా !

''వీ అందురూ దాపురించారు నా ప్రాణానికి. రేయ్ లేస్తావా పిర్రమీద నాలుగు చురకలెయ్యనా !'' అంటూ అప్పటికీ లేవని కొడుకు పిర్రమీద ఒక్కటిచ్చాడు రాయన్న.

ఆ దెబ్బతో కంబళి తీసి పక్కన పారేసి చటుక్కున లేసి కూర్చున్నాడు బాబు.

''ఏంటయ్యా ! నువ్వు నిద్రబోవు. నన్ను నిద్రబోనీవు. ఏం కొంప మునిగిందని తెల్లారేకాడికి'' అంటూ మంచం దిగి వేపమాను దగ్గరకెళ్ళి పుల్ల విరుచుకొని నోట్లో బెట్టుకొని మాను మొదుట్లో గొమ్మనే కూర్చున్నాడు బాబు.

ఇక వానితో మర్యాదగా మాట్లాడితేగానీ లొంగడని గ్రహించిన రాయన్న, ''నిన్నటా రాత్రంతా జెప్పింది అప్పుడే మర్చిపోయినావా ! తెల్లారేసరికి లేచి పండ్లు తోముకొని నీళ్ళు బోసుకుని రెడీగారా, రేపు నిన్ను ఒకటో క్లాసులో చేర్పించాలి, అని చిలక్కి చెప్పినట్టు జెపితే బారెడు పొద్దెక్కినా లేవకుండా పడుకుంటావ్. సరేగానీ బేగి తోముకోర్రా టైమైంది'' అన్నాడు రాయన్న.

''నేర్రాను పో'' గొణుకున్నట్టు స్వగతంలా అనుకొని నాలుగుసార్లు అటూ ఇటూ బరికి పుల్ల నవతల పారేసి పుంతలో నీళ్ళు నోట్లో పోసుకొని పుక్కిలించి ఊంచేసి మొఖం కడుక్కొని ఇంట్లో కొచ్చాడు బాబు.

ఎక్కడికో వెళ్ళిన చిన్నక్కకూడ వచ్చేసింది.

రోజూ జరిగే రివాజు ప్రకారము తట్టబెట్టి, అన్నమేసి, పెరుగుబోసి, ఆవకాయ పెట్టింది భర్తకు, కొడుక్కు. తిని ఇద్దరూ లేచారు.

కిందటి రోజు ఉతికిన బట్టలు తీసి బాబుకు తొడిగింది చిన్నక్క.

''ఇదేంటే, నిన్నేసిన గుడ్డలు అట్లే వున్నాయి. మాయలేదు. మళ్ళీ యివేస్తున్నావ్ ?'' అంటూ దూరంగా తొలిగాడు బాబు.

''చ అవేం బావున్నాయ్. మొదటి రోజు స్కూలు కెళ్ళేపుడు అలాంటి వేసుకెళ్ళొచ్చా !'' చీత్కారంగా మొఖంపెట్టి పాతగుడ్డలు యిప్పేసి ఉతికిన గుడ్డలు వేసింది చిన్నక్క.

''డబ్బులియ్యవే. ఊ రారా టైమైంది'' అంటూ బాబు చెయ్యి పట్టుకున్నాడు రాయన్న.

''యాడికి'' ఏమీ తెలవనట్టడిగాడు బాబు.

''ఇదేంట్రా చెప్పిందంతా యిని, యింత జేసినాక ఈ మాటంటావ్. స్కూల్లో చేర్పించాలని చెప్పలేదూ ?'' కోపంగా అడిగాడు రాయన్న.

''నేర్రానుపో !'' దాదాపు ఏడుపుమూతితో అన్నాడు బాబు.

మళ్ళీ కథ అడ్డం తిరిగేసరికి చెప్పరాని కోపమొచ్చింది రాయన్నకు.

"వోర్నియమ్మ, నా కనుమానంగనే నీ వైప మంతా. వస్తావా రావా ?" చెయ్యిపట్టి లాగుతూ ఆపుకోలేని కోపంతో అన్నాడు రాయన్న.

ఇంకా బలంగా చెయ్యి విదిలించుకొని "నే(నానంటే రాను. పెద్దన్ననుగూడ ఐదో తరగతిలో నిలిపేస్తివి. అక్కోళ్ళను అసలు జేర్పించనే లేదు. నేంగూడ చదవనుబో" పరుగు లంగించు కుంటూ అన్నాడు బాబు.

వెనుకనే పరుగెత్తుకెళ్ళి బరబరా లాక్కొచ్చాడు రాయన్న.

"రావూ దొంగనాకొడకా, నీకిట్నాగదుగానీ కట్టేసి లాక్కెళుతా. ఒసేవ్ ఆ తాడు యిలా తే" అరిచాడు రాయన్న.

"చాలుగానీ నోర్ముయ్యవయ్యా! మహా చెప్పొచ్చావ్. పిల్లాన్ని అలా కోపగిస్తే ఆడొస్తాడటయ్యా? మెల్లిగ జెప్పి తీసుకెళ్ళాలిగానీ. ఇదేంటి బలికి తీసుకెళ్ళే పుంజుమాదిరి లాగుతావు. పిల్లల్ని ఆ మాదిరి జేస్తే రేపు మర్నాటికి నీదగ్గిర కొస్తార్రా? కట్టుకున్న దగ్గర్నుంచి నీతో ఇలానే ఏగుతున్నాగానీ, నువ్విలా రారా బాబూ" అంటూ మెల్లగా బాబును పిలిచింది చిన్నక్క.

అమ్మ తన పక్షమైనందుకు ఆనందంగా తల్లి దగ్గరకు పరుగెత్తాడు బాబు.

"ఏంటి వాన్నా అలా అల్లరి చెయ్యొచ్చా, బాగా చదువుకొంటే చూడాలనిలేదా మాకు. నువ్వు గూడ మీ అయ్యలాగానే సేద్యం జేస్తావా? అయ్యయ్యా," అంటూ వాళ్ళాయన జేసే పనిని అసహ్యిస్తూ వాన్ని మెప్పించబోయింది చిన్నక్క.

తన పక్షమువచ్చినట్టే వచ్చి మళ్ళీ అమ్మ గూడ తనను స్కూలు కెళ్ళమనేసరికి ఏడుపొచ్చేసిన బాబు అమ్మకు దూరంగ జరుగుతూ, "పోమా నువ్వుగూడ అయ్యలాగే మాట్లాడుతావు. అన్న చదివి ఇపుడేమన్నా ఉద్యోగం జేస్తున్నాడా. రోజా మేకలు మేపుకొని రాటంలేదూ! నేమా అన్నతో గూడ ఎళుతాగానీ ఇస్కూలుకు బోను పో."

"తప్పురా అపుడయితే చేతికి ఆసరా ఎవురూ లేక అడ్నిబడి నిలిపేసాడు మీ అయ్య. ఇంక ఆక్కలా ఆళ్ళకు చదువు ఎందుకు జెప్పు. హాయిగా కోతులు కదుక్కునేవాళ్ళకు. ఇంక నువ్వు ఇంటికాడుండి చేసేపని ఏమీలేదు. నువ్వన్నా స్కూలు కెళ్ళి ఈ వూర్లో ఎవురూ చదవనంత చదువు చదివితే మంచి పేరొస్తది" అంది బతిమిలాడే ధోరణిలో చిన్నక్క.

"ఊహూ! ఏమయినాసరే నేను బోనుపో. పన్లేమీ లేకపోతే యింట్లోనే వుండి నీ పనులన్నీ జేసిపెడతా. తెల్లారేసరికి పేడ ఎత్తను ఎవరూ లేరంటావ్, అవుకు నీళ్ళు దాపను ఎవరూ లేరంటావ్, ఇయ్యన్నీ పన్లుగావా" ఉక్రోషంగా అన్నాడు బాబు.

"ఒసేవ్, ఈడు మాట్లు బాగా నేర్చాడు. ఇండ్లో మాట్లాల్లేమగానీ, బలవంతంగా ఎత్తుకెళ్ళి పోతా, జరుగు" అంటూ బాబు దగ్గరకు నడిచాడు రాయన్న.

# ఇస్కూలు

బెరుగ్గా తల్లిచాటుకు చేరాడు బాబు.

ఇక తనవల్లగూడా వాడి మనసు మార్చను కాదనుకొన్న చిన్నక్క "పర్లేయా రేపో మర్నాడో చేర్పిద్దాము. ఈ దినమంతా జెప్తే దారికొస్తాడు గానీ నువ్వెళ్ళి నీ పని జూసుకో బో. మద్యాన మయింది" అంది చిన్నక్క.

"ఏంటే తెలిసీ అన్నలాగే ఎనకేసుకొస్తావ్. పోయిన సమ్మత్సరమే వానికి ఆరునిండి. అపుడేమో ఆదునుదప్పి వానబడి, చెనిగ్గింజలు ఎసేదాన్లో మునిగి ఉన్నపుడు జేర్పిలే. అందులో ఈడు రానన్నాడు. ఆ మేష్టరు దానికితోడు యీనికింగా ఆరేండ్లు నిండనంటే నిండలేదన్నాడు. పెద్దోన్ని జేర్పించేపుడు ఎంత కష్టమయింది. అన్ని స్కూలు తెరిచిన రోజునే చేర్పించాము గదా! ఆడికి అన్ని జేర్పించేదానికి ముందు ఆ మేష్టరేమన్నాడో తెలుసా! ఇపుడే అరవైమంది జేరారు. ఇంగ సీట్లు లేవు. పోపో అన్నాడు. మల్లెట్టో అయిందిలే.

## ఆడది!

ఆడది
గదిలోపల వున్నా
గడపలోపల వున్నా
మదిలో వున్నది
మంచైతే చాలు!
పొరబాటున
ఏదైనా జరిగితే
ఆమె కుండదు
అందులో చోటు!
జనం
జగన్నాధుడు కూడా
నేర్పి తీర్చారు
ఆ లోపాలకు
ఆ "పాపా"లకు
అవసరమైన
గుణపాఠాలు!

— కోట పాల్‌దేవరాజు

ఆదీ ఎప్పుడు మాట. ఐదైండ్లైపోయ. అట్నాంటపుడు ఇస్కూలు దెరిచి మూడు రోజులైంది. మొన్నేమో రోజు బాగోలేదంటివి. నిన్న మీ తమ్ముని పెండ్లికి బోతిమి. ఈ పొద్దన్నా బోకపోతే ఎలాగ జెప్పు. ఇపుడు సీట్లు గొడవ ఎట్లుందేమో. అసంతాగాదు గానీ ఈన్ని పొద్దు బలవంతంగా ఎత్తుకెళ్ళయినా ఆ మేష్టరు దగ్గర కూచోం బెట్టొస్తా" అని బాబు నెత్తుకున్నాడు రాయన్న.

విసవిస కొట్టుకున్నాడు బాబు.

"ఏంటియా, జెపితే యినిపించుకోవూ. ఇలా రా జెప్తా," అంటూ రాయన్నను తలుపుచాటుకు పిల్చుకుబోయి, "ఆడిప్పుడే భయపడివున్నాడు. తొలి దినమే ఆ యిదంగా పిల్చుకుపోతే ఇంగాడు సమ్మత్సరమంతా ఎళ్ళినట్టే. నీ కెందుకు నే మెల్లగా జెప్పి సర్దుతాగా. నువ్వు బో," అని భర్తని మందలించి, "పోరా బాబూ రేపు చేరుదువుగానీ, చేనుకాడికెళ్ళి గొంతగురుగాకు కోసుకురా. కూరకేమీ లేదు," అంటూ మెత్తగా జెప్పి బాబు నంపించింది చిన్నక్క.

కోపంగానే పొలానికెళ్ళిపోయాడు రాయన్న.

వంటింట్లో కెళ్ళింది చిన్నక్క.

ఈ పొద్దిటికే బాధలేదు. రేపుకతి రేపు చూచుకుందాము లెమ్మని చేనుకల్ల పరుగెత్తాడు బాబు.

రాయన్నకు ఇద్దరు కొడుకులు. ఇద్దరు కూతుళ్ళు. పెద్దకొడుకు చేతికి అంది తండ్రితో బాటు అన్నిపనులు చేస్తున్నాడు. కూతుర్లిద్దరికీ పెండ్లిండ్లయిపోయాయి. పదైదెకరాలు చేను, మడి, మడికింత బావి కలవాడే.

ఆ పల్లెలో ముప్ఫయి వూరిండ్లు కంటే ఎక్కువ లేవు. ఊరికి రెండుమైళ్ళలో చిన్నపేట వుంది. ఏదైనా సామాన్లు కావాలంటే ఆ పేటకే వెళ్తారు. రెండు టెంట్లు గూడ వున్నాయి. అడపాదడపా ఈ వూర్నుంచి, చుట్టుపక్కల వూర్లనుంచి గుంపులు గుంపులుగా పిన్నా, పెద్దా సినిమాలగ్గూడా పోతుంటారు.

పేటలో ఎలిమెంటరీ స్కూలు గూడా వుంది. ఈ పల్లెలోని పిల్లలు అందరూ ఆ పేటకెళ్ళి చదువుకుంటారు. అయితే ఎవరూ ఐదో తరగతి పైన చదివినవాళ్ళు లేరు. రాయన్న మాత్రము కొడుకును పెద్దచదువు చదివించే ఉద్దేశములో వున్నాడు. అందుకే వానిచదువు గురించే భార్యభర్తలిద్దరూ అంతకుముందు రోజు రాత్రంతా కలలు గన్నారు.

అనుకున్నారుగానీ బాబు మనసులో గూడా భయంగా వుంది. ఈ పొద్దెలానో తప్పించుకున్నాం గానీ రేపెలా. ఇదే ప్రస్తుతం వాని బాధ.

రేపు పోకుండా వుండాలంటే ఏం చెయ్యాలి?

బయలుదేరేటపుడు కడుపునొప్పి అంటే...

ఊహూఁ తెలుసుకుంటాడు.

తెల్లవార్తో ఎక్కడన్నా పోయి మధ్యాహ్నంగా వస్తే...

ఎక్కడున్నా వెతికి పట్టుకొస్తాడు. దొరక్కుంటే వచ్చినాక సావగొట్టాడు.

రేపు కొట్టినా ఇంకా గట్టిగా మొండికేయాలని నిర్ణయించుకొన్న బాబు ఆలోచనల్లోనే చేను దగ్గరకు చేరుకున్నాడు.

చేనుకాడ ప్రక్కనే చిన్న గుట్ట వుంది.

గుట్టకింద మేకలు మేపుతూ కన్పించాడు వాడి అన్న రెడ్డప్ప.

"ఏరా, ఈ పొద్దునాయిన స్కూల్లో జేర్పించాలంటావున్నాడు. పోలేదూ ?"

"తూ యాడికొచ్చినా పెద్ద రామాయణమైపోయింది. నువ్వు మాత్రం జల్సాగా మేకలు మేపు. నేను ఇస్కూలుకు పోయి దెబ్బలుతింటా" మనసులోనే అనుకొన్నాడు బాబు.

"ఏరా మాట్లాడవు. ఇంట్లో గలాటా పెట్టుకొచ్చావా ఏం. నీ మూతి జూస్తే అట్టవుంది."

"నీకెందుకూ, నువ్వు నోర్మూసుకోరా" విసురుగా అని చేనులో గురుగాకు వెతుకసాగాడు బాబు.

వెతికి వెతికి రెండు కట్టలు గురుగాకు కోసుకొని ఇంటికి బయల్దేరాడు బాబు.

# ప్రతియేటా మీకు రూ. 278 ఆదా—హాకిన్స్® ప్రెషర్ కుక్కర్‌తో ఇంధనం ఖర్చు తగ్గుతుంది

## కొన్నాక ఒక్క సంవత్సరంలో హాకిన్స్ తన ధర తానే చెల్లిస్తుంది

### మీకు కిరసనాయిలు సమస్య తీరిపోతుంది

కిరసనాయిలు దొరకడమూ కష్టం, దాని ధర ఎక్కువే. అంచేత, సాధ్యమైనంత తక్కువ కిరసనాయిలుతో వంట చేయడానికి అన్ని విధాలుగానూ ప్రయత్నించాలి. ఆధునిక విజ్ఞానం దానికో మార్గం చూపిస్తోంది.

పరీక్ష కోసం, హాకిన్స్ ప్రెషర్ కుక్కర్‌తో శాస్త్రీయంగా వంటచేసి సరిపోల్చి చూడగా, దానివల్ల మామూలు పద్ధతిన వంట చేయడంలో కన్నా సగటున 53% కిరసనాయిలు తగ్గుతుందని ఋజువైంది. కారణం ఏమిటంటే, మామూలు పద్ధతిలో కన్నా హాకిన్స్‌తో అయితే వండటానికి పట్టే కాలం సగానికి పైగా తగ్గిపోతుంది. కిరసనాయిలనే కాదు—గ్యాస్, బొగ్గు, కర్ర, విద్యుచ్ఛక్తి లాంటి ఏ ఇతర ఇంధనమైనా సరే, ఇదే విధంగా ఆదా అవుతుంది.

### అత్యుత్తమ పెట్టుబడి

హాకిన్స్ ఉపయోగించడం వల్ల, ఓ సగటు కుటుంబం రోజుకు అర్ధ లీటరు కంటె ఎక్కువగా కిరసనాయిలు ఆదా చేసుకోవచ్చు. ఒక సంవత్సరంలో, కేవలం ఇంధనం ఖర్చులో ఆదా అయిన దానితోనే హాకిన్స్ తన ధర చెల్లించి వేస్తుంది. ఏళ్ల తరబడి మీకు ఉపయోగ పడేలా రూపొందించ బడింది హాకిన్స్. అంచేత ఇవాళ మీరు దానిమీద చేసే పెట్టుబడి అతి లాభ సాటిదన్నమాట. ఇంతకు ముందెప్పుడూ మీరు ప్రెషర్ కుక్కర్ ఉపయోగించక పోయినా జంక వలసిన పని లేదు. ప్రతీ హాకిన్స్ తోనూ, చేసిచూడబడిన 127 వంటలు గల సరళమైన సచిత్ర బోధనాత్మక పుస్తకం ఒకటి మీకు లభిస్తుంది. ఈ పుస్తకం 12 భారతీయ భాషల్లో లభిస్తోంది.



### నిర్వహణ ఖర్చులో ఆదా

హాకిన్స్ ఏమాత్రం ఇబ్బంది కలిగించదు. హాకిన్స్ గాస్కెట్, సేఫ్టీ వాల్వ్ మామూలు రకం ప్రెషర్ కుక్కర్లలోని వాటి కంటె ఎక్కువ కాలం మన్నుతాయి.

ప్రత్యేకమైన నమూనా కారణంగా హాకిన్స్ ప్రమాదం లేనిది. దీని మూతను తెరవాలంటే పక్కవైపు నుంచి కాక పాత్రలోపలికే దానిని దించాలి. అంచేత, లోపలి ఒత్తిడి పూర్తిగా సురక్షితమైన స్థాయికి తగ్గేవరకూ పొరపాటున కూడా మూత తెరవడానికి వీలవదు. సేఫ్టీ వాల్వ్ హేండిల్ బార్ కింద ఉండటం వల్ల అది పనిచేసినప్పుడు ప్రమాదం లేకుండా ఆవిరి కిందికి తిప్పి కొట్టబడుతుంది.

### ఉచిత సర్వీసు

హాకిన్స్‌కు వ్రాత పూర్వకమైన ఐదేళ్ల హామీ ఉంది. హామీ ఉన్న విడి భాగాలన్నీ ఉచితంగా మార్చబడతాయి. హాకిన్స్ సర్వీసు ఎల్లప్పుడూ ఉచితమే. ఫ్యాక్టరీ శిక్షణ పొందిన మెకానిక్‌లు గల హాకిన్స్ అధీకృత సర్వీసు కేంద్రాలు భారత దేశంలోని 115 పట్టణాలలో ఉన్నాయి. వీటిలో సత్వరమైన, నిపుణమైన సర్వీసు లభిస్తుంది.

### మీ కుటుంబ ఆరోగ్యానికి పెట్టుబడి చేయండి

మీరే తెలుసుకుంటారు, హాకిన్స్ మీ కుటుంబ ఆరోగ్యానికి కూడా పెట్టుబడే అని. ఎందుకంటే, మామూలు వంటకంటే దీని వంట మరింత ఆరోగ్యకరమైన ఆహారాన్ని సమకూరుస్తుంది. ప్రెషర్ కుక్కర్‌తో వండితే ఆహారంలోని పోషక విలువలు—ముఖ్యంగా విటమినులు, ప్రొటీనులు—మరింత ఎక్కువగా నిలచి ఉంటాయని కేంద్ర ఆహార మరియు సాంకేతిక పరిశోధనా సంస్థ పరిశీలనల వల్ల తేలింది. అంతేకాదు, హాకిన్స్ మీకు మరింతగా పరిశుభ్రమైన ఆహారాన్ని అందిస్తుంది కూడా. ఎందుకంటే, ఇది 122°C ఉష్ణోగ్రతలో వండటం వల్ల ఆహారంలో సూక్ష్మజీవులన్నీ నశిస్తాయి.

ఈ రోజుల్లో మీకు హాకిన్స్ ప్రెషర్ కుక్కర్ ఉండి తీరాలి. మీకు దగ్గరలోని తెలిసిన విక్రేత దగ్గరకు వెళ్లి హాకిన్స్‌ను కొనుక్కోండి. లేదా మా యీ చిరునామాకు వ్రాయండి: ప్రెషర్ కుక్కర్స్ & అప్లయన్సెస్ లిమిటెడ్, పి.ఒ. బాక్స్ 1542, బొంబాయి 400 001.




PCA Product

® హాకిన్స్ మరియు హాకిన్స్ యూనివర్సల్ అనేవి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కులు.

© 1980 కాపీరైట్ యొక్క రిజిస్టర్డ్ వారకం దారులు ప్రెషర్ కుక్కర్స్ & అప్లయన్సెస్ లిమిటెడ్.

## హాకిన్స్®

**ఏమాత్రం ఇబ్బంది కలిగించకుండా ఏళ్ల తరబడి పనిచేసేలా రూపొందించబడిన ప్రెషర్ కుక్కర్**

రంట్లాస్—PCA.167-2316 TL

వంటింట్లో చిన్నక్క కూర్చొని వంట చేస్తూంది.

"ఏరా నీకు ఆకు దెమ్మని జెప్పి ఎంతసేపయింది. నువ్వొచ్చిందెప్పుడు. యాడికన్నాబోతే బేగి వచ్చే పనేలేదు."

"ఆడన్న గిన్నపడినాడు. మాట్లాడతావుంటె" బదులుపలికాడు బాబు.

"ముఖాన వుయ్ లే. ఐతే తెల్లారెందుకురా అంత మంకుపట్టు పట్టినావు. రాత్రంతా చెప్పిందానికి ఊకొట్టి తెల్లారేసరికి అట్టా జేస్తావా! ఎవరి ముఖాన ఎంత రాస్తే అంతేలే. మార్చేదానికి నావల్ల అవుతుందా, ఆ దేవుడివల్ల అవుతుందా? జరిగింది జరిగిపోయిందిలేగానీ, రేపాడన్నా మొండికేసేవ్. మీ నాయిన నిన్నూ యింట్లో బెట్టడు. నన్నూ ఇంట్లో బెట్టడు."

ఆ రోజంతా తల్లి జెప్పే మాటలకు ఊకొడుతూనే వున్నాడుగానీ ఏమీ విన్లేదు బాబు.

బాగా పొద్దుపోయిన తర్వాత యింటికి చేరుకున్నాడు రాయన్న.

రేపు గురించి ఆలోచిస్తూనే పదకొండు గంటలప్పుడు నిద్రపోయాడు బాబు.

అంతవరకూ మాట్లాడుతూయున్న భార్యాభర్తలు గూడ నిద్రలోకి జారుకున్నారు.

తెల్లవారింది. కానీ తూర్పు దిక్కు సూర్యునికి ఇంకా స్వాగతం యివ్వలేదు. మంచులో అక్కడొక ఊరున్న పొలకవ మాత్రం కనిపిస్తూంది. ఇండ్లు స్పష్టంగా కన్పించటంలేదు. మిడతలు గడ్డిమీద మంచుబిందువులతో సరాగాలాడుతున్నాయి. గుడిసె మీద ముడుచుకు పడుకొనుండే కోడి ఎవరో అపుడే సందేశము పంపినట్లుగా లేచుకొని, వొళ్ళు విరుచుకొని తపతపమనే రెక్కలతో తల పైకి సారించి 'కొక్కొరకో' అని బిగ్గరగా అరచింది.

ఆ అరుపు విన్న బాబు దిగ్గున లేచి కూర్చున్నాడు. అప్పటికప్పుడే ఈ దినం స్కూలు కెళ్ళాలని తలుచుకొంటేనే వాడి కడుపులో అపుడే ఏదో ఆరాటంగా అనిపించసాగింది.

లేచి నిలుచున్నాడు బాబు.

దూరంగా ఎవరో చలిమంట వేసుకుంటున్నారు. దానిచుట్టూ దగ్గర దగ్గరగా మనుషులున్నారుగానీ ఎవరు అని తెలియడంలేదు బాబుకు. ఆ ప్రదేశమంతటా ఎర్రటి కాంతితో నిండియుంది.

ఒక్కసారిగా చలిగాలి రివ్వున బాబుకేసి వీచి వెళ్ళిపోయింది. పళ్ళ గెత్తుకొని చలిమంట దగ్గరకు చేరుకున్నాడు బాబు. చినసామి, ఇంకా తన ఈడువాళ్ళంతా వున్నారక్కడ. వాళ్ళ సందులోనే ఇరుక్కొని కూచున్నాడు బాబు.

"రేయ్" ఏదో అనబోయాడు చినసామి.

చుట్టూ వున్నవాళ్ళంతా ఆశ్చర్యంగా బాబుకేసి చూసారు. అంటే చెత్త తేలేదని వాళ్ళ భావము.

"రేయ్, లెగరా పైకి, మేమంతా తలా కొంచెం చెత్తదెచ్చి చలి కాచుకొంటున్నాము. ఈడ నువ్వొస్తావని మంటెయ్యట్లేదు. ఎల్లెల్లి కాసంత చెనిగాకుతే పో. అయిపోదులే" కసిరాడు దొరస్వామి.

"తూ నోర్మూయ్యరా, చెనిగాకులేక్కాదు, అయిపోతుందని గాదు. మంట చూసేకాడికి చలిక్కి దానికి సరుగెత్తుకొచ్చి నానుగానీ" దీర్ఘం తీస్తూ యింటిదగ్గర కొచ్చి చెనిగాకు చేతునిండా అదిమి పట్టుకొని వచ్చి మంటపక్కన బెట్టి, తాను దాని ప్రక్కన కూర్చున్నాడు బాబు.

కొద్దికొద్దిగా ఎత్తి మంట్లోకేస్తున్నాడు బాబు. సెగ ఎక్కువైంది.

"రేయ్, అంతెయ్యకురా, సెగ కడుపులోనుండి యీపులోకి కొట్టుంది." వెనక్కు జరుగుతూ అన్నాడు చినసామి.

మళ్ళీ బాబుకేసి చూస్తూ, "అద్సరేగానీరా నువ్వేంటి నిన్న ఇస్కూలుకు రానంటావు. ఆ, ఆడేమన్నా భూతాలుండాయా ఏమి? ఇలాపోయి అలా వచ్చేయడమే గదా! అందులో పోయి నీకేం దెబ్బరా. ఎంత బాగుంటుందో! అయిగోర్లు రావడమూ, పాఠాలు జెప్పటమూ. నిన్నటిరోజు మాకేం జెప్పాడో దెలుసా, మాకే పాఠం లేదుగానీ, అదేదో నీతి కథట. ఒక అబ్బా కొడుకు పోతున్నారట. కొడుకు వున్నట్టుండి నాయనా పులి అన్నాట్ట. నిజంగా గాదు. వూరికినేలే" అంటూ నవ్వి అందరి వంక జూచి మళ్ళీ మొదలెట్టాడు చినసామి. "తిరిగి చూచిన నాయనకు పులికి బదులు నవ్వుతూ కనిపించాడట కొడుకు. ఓహో అబద్దమాని మళ్ళీ నడవసాగాడట తండ్రి. మళ్ళీ ఇంగోసారి పులి అని అరిచాడట కొడుకు. అపుడు గూడ వెనక్కు జూచిన నాయనకు ఏమీ కన్పించలేదట. కొడుకును రెండు దిట్టి మళ్ళీ నడవసాగాడట తండ్రి. రేయ్ దానాలిస్మా మూడోసారి అది నిజంగానే వచ్చిందట్రా. మళ్ళీ అరిచాడట కొడుకు. అబద్దమని ఆడబ్బ గొమ్మునే పోయాడట. అంతే అది చక్కా యీన్ని దిని ఎల్లిందట. బాగోలేదూ కథ. ఈ పొద్దింగోటి జెప్తానన్నాడు" దీర్ఘ శ్వాస వదలి "నువ్వు రారా" అంటూ మళ్ళీ మంటకేసి జరిగాడు చినసామి.


త్వరలో
నర్సింగ్ హోం


ఈ పొద్దెలా తలిదండ్రులని ఏమారించాలా అని ఆలోచిస్తున్న బాబుకు చినసామి చివర చెప్పిన మాట వినేసరికి కోపము ఎక్కువైపోయి "రేయ్ మర్యాదగా జెప్తున్నా. ఈ పొద్దు మా యింటికొచ్చి నన్ను ఇస్కూలుకు రమ్మని పిలిచావంటే మక్కెలిరగదంతా. అసలు నువ్వు రాకుండా వుంటే మా అమ్మ మరిచున్ను. మా అయ్యకసలే మతిమరుపు. గొమ్మునే వుండుండు. నువ్వొచ్చి ఏదో పాడిసేవాడిలా పిలిస్తివి. ఈ పొద్దు వచ్చి పిలిస్తివంటే నీతో వచ్చే. ఆ" అని ఈసడింపుగా మూతిబెట్టి ఇక అక్కడ వుండను సహించక లేచి వచ్చేసాడు.

బయటకొచ్చి మంచుకేసి చూసి నడవసాగాడు బాబు. ఇంటికేసి నడవకుండా వూరి బయటికేసి నడిచాడు బాబు.

రెండు మూడు అడుగులేసే సరికి అక్కడేవున్న గజ్జికుక్క వకటి బాబును జూచి మొరగ ప్రారంభించింది. అది విని ఆ వూరి చివరనున్న కుక్క వొకటి మొరుక్కుంటూ వచ్చి దానితో జత కలిపింది. అంతే దండులా ఐదారు కుక్కలొచ్చేసాయి.

"ఎళ్ళెండెహె! ముర్దార్ కుక్కలు. ఒకటి మొరిగితే అన్నీ వచ్చిపడ్తాయి. అయినా నేనేం కొత్త ఏమిటి" అని వంగి రాయి ఎత్తుకొన్నాడు బాబు. భాబు వంగడం జూచి పరుగు లంగించుకున్నాయి కుక్కలన్నీ.

ఊరి బయటకొచ్చి వంతెనమీద కూర్చున్నాడు బాబు. కడుపులో చెప్పరాని ఆరాటంగా వుంది. దానికితోడు చలిమంట వేడికూడా కలిసేసరికి కడుపులో మంటకూడ బయలుదేరింది. ఏదో బాధ. చెప్పుకోలేనిది. మనసులో గుబులుగా వుంది. ఇంకొద్దిసేపటికి తాను ఇస్కూలుకు బోయి మేష్టారు దగ్గర కూచోవాలని జ్ఞాపకము వచ్చినపుడల్లా ఒళ్ళు వణికిపోతూంది.

వంతెన కిందకు జూసాడు బాబు. నీళ్ళు సుళ్ళు దిరుగుతూ బోతున్నాయి.

ఇందులో దూకేస్తే, ఆలోచన వచ్చింది బాబుకు.

ఊహూ లాభంలేదు. ఊపిరాడదు.

వెళ్ళిపోతే!

ఎక్కడికెళ్ళేది?

మొండికేస్తే!

కొట్టాడు. లేదా బలవంతంగా లాక్కెళతాడు. ఇక ఈ దినము ఊరుకోడు తండ్రి.

మంచు కోస్తున్నట్టుంది. మళ్ళీ లేచాడు బాబు. నెమ్మదిగా వచ్చి తల్లి పక్కనే వొదిగి పడుకున్నాడు. నిద్ర రావటంలేదు.

తండ్రి లేచి నాగలి భుజాన వేసుకొని, ఆవులు పట్టుకొని వెళ్ళడం జూచి, ఈ పొద్దు తండ్రి మర్చిపోతే బావున్ను స్వగతంగా అనుకొని కళ్ళు మూసుకున్నాడు. భయంతో కళ్ళుగూడ మూతపడలేదు.

దూరంగా గుళ్ళో గంటలు మ్రోగాయి.

తల్లి లేచింది జూచి మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు బాబు.

తూర్పుదిక్కు సూర్యున్ని ఆహ్వానించి వీడ్కోలు కూడ యిచ్చేసింది.

పొలం దగ్గర చేయవలసిన పనులన్నీ కూలోళ్ళకు జెప్పి ఇంటికి జేరుకున్నాడు రాయన్న.

"బాబూ లే" దగ్గరకొచ్చి లేపాడు రాయన్న.

దొంగనిద్ర నటిస్తూ అటు తిరిగాడు బాబు.

"లెయ్‌రా లెయ్, కనురెప్పలు బాగా కదులుతున్నాయ్. లెయ్ పైకి" గదిమాడు.

గబుక్కున లేచాడు బాబు.

"చ ఈ మనిషికెంత జెప్పినా బుద్ధిరాదు మెల్లిగా జెప్పి వొప్పించయా అంటే తెల్లారేకాడికి అన్ని తిడుతున్నాడు. ఇంకా డొస్తాడ్లే" ఈసడింపుగా అంది చిన్నక్క.

"లేకుంటే ఏందే, నిన్నదా తానుబట్టిన కుందేలకు మూడే కాళ్ళన్నాడు. ఈ పొద్దుగుడా దొంగెత్తు ఏస్తే ఎలా జెప్పు."

"అందుకని ఆడ్ని అలా గదమాలా. ఆడు జూడు మూతి ఎలాబెట్టాడో, మెల్లిగా జెప్తే

లెయ్యడ్రా'' అని రాయన్నను మందలించి, "సర్లే గానీ నువ్వుబోయి ఈ పుల్లతో పండ్లు దోముకొని రా నాయనా'' అంటూ బాబుదగ్గర వేపపుల్ల నిచ్చింది చిన్నక్క.

"ఇంక ఈ పొద్దు తనవల్ల అయ్యేట్లుగాలేదు. తండ్రి మరచిపోలేదు. గట్టి పట్టుగానే వున్నాడు.'' మెల్లిగా అనుకున్నాడు బాబు.

తనవల్ల అయినంత ఆలస్యము జేస్తూ మెల్లిగా పళ్ళు తోముకొని, పుంతలోని నీళ్ళతో మొఖం కడుక్కొని, మిగిలిన నీళ్ళనన్నింటిని కాళ్ళమీద బోసుకొని బయటకొచ్చాడు బాబు.

బాబుకు తలకుపోసింది చిన్నక్క. తల తుడ్చి ఉతికిన గుడ్డలు గట్టింది. రాయన్నను గూడ పిలిచి ఇద్దరికీ సద్ది బోసింది. ఇద్దరూ తిని లేచారు. మళ్ళీ బాబుకు తల దువ్వింది చిన్నక్క.

వంటింట్లోకి పోయి దొంతిలో నున్న వడలు రెండు దెచ్చి బాబుకు ఇచ్చింది. రొంటిలోని మూట విప్పి, "ఊ, ఇందయ్యా, ఈ రెండురూపాయలకు పలక, పుస్తకము కొని ఆడి కివ్వు. ఈ రూపాయకి చాక్లేట్లుకొని ఆడి క్లాసులో పిల్లల కియ్యి. ఈ ఐదు రూపాయలు అయిగోరికి పెట్టి అన్ని చేర్పించి, మాస్టారు పక్కన కూచోబెట్టి, చెప్పేసిరా, లేకుంటే ఆడు జడుసుకొంటాడు'' అని సాగనంపింది చిన్నక్క.

అది తీసుకొని బయటపడ్డాడు రాయన్న.

కానీ వెనకాల బాబులేడు. కోపమొచ్చింది రాయన్నకు.

"రేయ్ రారా, నా కవతల పనుంది'' కేకేసాడు బాబును.

"ఎళ్ళు నానా. చెప్పినట్టు వినాలి. నువ్వు మంచోడు గదూ! అయితే ఎళ్ళు. ఆడేమీ అనర్లే. మళ్ళీ సాయంత్రం వాయనొస్తాడుగా. నాయన నిన్ను కొట్టద్దని మేస్టారుకు చెపుతాడులే. నీకు భయమయితే చినసామి లేడూ ఆడి పక్కన కూచో. నీడ జూడు. అపుడే రోటిడగ్గర కొచ్చేసింది. టైము పదయినట్టుంది. నడవద్దూ. ఎళ్ళు నాన్నా. వడలు దింటూ ఎళ్ళిపో.'' వొప్పిస్తూంది చిన్నక్క.

బాబు కంట్లో నీరు పారుతోంది. వధ్య స్థలములోకి కొనిపోయే బలిపశువులాగా తండ్రి వెంట నడిచాడు మెల్లగా.

భయంలో వడ విషయం మర్చిపోయాడు బాబు.

ఊర్లోనుంచి పొలిమేర్లలో పడ్డారు.

ఆడి పాడిన సొంతూర్లోని చెట్లూ చేమలూ చూస్తుంటే బాబుకు ఏడుపు ఎక్కువ అయి పోయింది. వంతెనను ఆప్యాయంగా తడిమాడు. దీని మీదినుంచి ఇసుకలోకి ఎన్నిసార్లు దూకాడు.

గుబురుగావుండే చెట్ల దగ్గరొచ్చారు. అది మామూలుగా కోతికొమ్మచ్చి ఆడే ప్రదేశము. దానిలో మామూలుగా ఉపయోగపడే కొమ్మను, దాని భాగాలను అభిమానంగా జూచాడు బాబు. ఇక ఈ ఆటాన్నీ తను లేకుండా ఆళ్ళే ఆడుకుంటారేమో! స్నేహితుల అదృష్టముపై అసూయ పుట్టుకొచ్చింది బాబుకు.

బారెడు దూరమెళ్ళి వెనక్కు జూచి బాబు

## ఇస్కూలు

చెట్టు దగ్గరుండడము జూచి "రేయ్ రారా, అక్కడేముంది?'' అంటూ పిలిచాడు రాయన్న.

మళ్ళీ తండ్రివెంట నడవసాగాడు బాబు.

కొద్ది దూరం వెళ్ళేసరికి చెరువు వచ్చింది.

చెరువుకట్టమీద నడుస్తూ "ఈ చెరువులో ఎన్నిసార్లు గాలమేసి చేపలు పట్టలేదు'' అనుకున్నాడు బాబు.

పొంతదార్లో నడిచి స్కూలుండే పేటకు చేరుకున్నారు తండ్రీ కొడుకులు. అంతవరకూ ఏమీ మాట్లాడుకోలేదు ఇద్దరూ.

కోమటికొట్టు కెళ్ళి పలక, పుస్తకము, బలపము, చాక్లేట్లు కొన్నాడు రాయన్న.

ఒక చాక్లేటు బాబుకిచ్చాడు. పాకలతో కూడుకొన్న స్కూలు దగ్గరకు చేరుకున్నారు. మేకలదొడ్డి మాదిరున్న స్కూలును జూచేసరికి ఆశ్చర్యంతోబాటు ఏడుపొచ్చింది బాబుకు.

హెడ్మాస్టారు దగ్గరకెళ్ళేడు రాయన్న.

మొదట ఒప్పుకోలేదు హెడ్మాస్టరు. కానీ నీళ్ళను పోయిన సంవత్సరము కూడా తిప్పి పంపినందువల్ల రాయన్న ఇచ్చిన ఐదు రూపాయలు తీసుకొని పేరు నమోదు చేసుకొని, బాబును


పై వారమే!
ఇంద్ర సింహాసనం
సీరియల్


ఒకటో తరగతిలో చేర్చమని ప్యూనుతో జెప్పి ఇక మీరెళ్ళండన్నట్టు రాయన్నవంక జూసాడు.

ఆ క్లాసులో పిల్లలందరికీ చాక్లేట్లు పంచి బాబు దగ్గరకొచ్చి "బాబూ! ఏడవగూడదు నాన, నేను మధ్యాహ్నం అన్నం దెస్తాగా'' అని మరికొన్ని ధైర్యవచనాలు పలికి మేస్టారు దగ్గరకొచ్చి "మేస్టారూ ఈన్ని కాస్త తిట్టకుండా కొట్టకుండా రెండు రోజులు బాగా చూడండి. ఆ తర్వాత అలవాటయిపోతుంది'' అన్నాడు రాయన్న.

రెండు మూడు రోజులుగా వింటున్న ఆ మాటను ఆ చెవు ద్వారా వదిలేసి సరే అన్నాడు ఆ మాస్టారు.

పోతూ పోతూ మళ్ళీ బాబువంక జూచి ఏమీ పర్వాలేదన్నట్లు కళ్ళతోనే సైగజేసి ఇవతలకొచ్చాడు రాయన్న.

వెళ్ళిపోతున్న తండ్రిని జూచి నిశ్శబ్దంగా ఏడ్చాడు బాబు.

"ఏడవకురా. నేనేం పెరక్క తింటున్నానా. గొమ్మనే వుండు'' గదిమాడు మాస్టారు.

మేస్టారు గొంతులో కోపాన్ని చూసి, చుట్టూ కొత్త మొఖాలు చూసేసరికి మళ్ళీ ఏడుపొచ్చింది బాబుకు.

చుట్టూ చూసి చినసామిని చూచి వాడిపక్కన పోయి కూచున్నాడు బాబు.

అంతటితో తృప్తిపడి అ ఆ లు రాయించి దిద్దమనిజెప్పి మిగతావాళ్ళకు కూడా ఏదో రాసివ్వ సాగాడు మాస్టారు.

కొద్దిసేపటి తర్వాత 'ఠంగ్' అని శబ్దము వినిపించి అటు చూసాడు బాబు. అక్కడేమీ కన్పించలేదుగానీ ఆ శబ్దముతోపాటు అందరూ లేవడము గమనించి, చినసామితోబాటు తనూ లేచాడు.

"ఒంటికి కూచోనొద్దాము రారా'' అన్నాడు చినసామి.

ఇంతమందికి ఒకటేసారి వొంటికెట్లొస్తుం దబ్బా, ఆశ్చర్యంగా అనుకొన్నాడు బాబు.

మళ్ళీ లోపలికి బెల్లు కొట్టారు.

బాబు దగ్గర అ ఆ లే దిద్దనిచ్చాడు మాస్టారు.

కొద్దిసేపటికి ఇంటికి అని బెల్లు కొట్టేసరికి ఇంకా ఆశ్చర్యమైంది బాబుకు.

అప్పటికే చిన్న సత్తుగిన్నెతో బడిముందరి చెట్టుకింద కూచోనున్నాడు రాయన్న.

బాబుకు అన్నం దినిపించి మళ్ళీ ధైర్యం జెప్పి సాయంత్రం చినసామితో వచ్చేయమని చెప్పి వెళ్ళిపోయాడు రాయన్న.

కొద్దిసేపు అక్కడే ఆడుకున్నారు బాబు, చినసామి మిగతా దూరంనుంచి వచ్చిన పిల్లలతో. కొద్దిసేపటికి బెల్లు కొట్టారు. మాయాద్వీపంలోకి అడుగుపెట్టే రాజకుమారుడులా లోపలికి అడుగు పెట్టాడు బాబు.

వెళ్ళిన కొద్దిసేపటికి మాస్టారు ఏదో పొడుగాటి పుస్తకం జూచి అందర్నీ పిలిచి ఏదో రాసుకోవడం. తనను గూడ పిలిచి ఏదో రాసుకోవడం జూచి అందరి వంక విజయగర్వంతో జూసాడు బాబు.

ఒక గంట అ ఆలు దిద్దనిచ్చి అందరినీ గుంపుగా కూచోబెట్టాడు మాస్టారు.

"కథ జెప్తాడు కథ'' గుసగుస గొణిగాడు చినసామి.

నాలుగు ఆవులని, ఒక సింహమనీ, అందరూ కలిసి మెలిసి వుండాలని, కొట్లాడుకోకూడదని మేస్టారు జెప్పే కథ విని బయటి ప్రపంచం మరచి ఆ కథలో లీనమైపోయాడు బాబు. తర్వాత కొద్దిసేపు ఆడుకున్నారు. చివరగా బెల్లు శబ్దము విని చినసామితోపాటు బయటపడ్డాడు బాబు.

బాబు కిపుడేదో ఆనందంగా యుంది.

బాబును ఇంటిదగ్గర చేర్చి వెళ్ళిపోయాడు చినసామి.

"ఏరా ఎలావుంది స్కూలు. ఏం జెప్పాడు మాస్టారు'' రాగం తీస్తూ అడిగింది చిన్నక్క.

మౌనంగా వుండిపోయాడు బాబు. కానీ మొఖంలో ఏదో కళ గమనించింది చిన్నక్క.

తెల్లవారింది.

బాబు లేచాడు. పళ్ళు తోముకొని, మొఖం కడుక్కొని, నీళ్ళుబోసుకొని, సద్దితాగాడు. నిన్న వేసిన గుడ్డలు వేసుకున్నాడు.

అన్నీ చేసుకొంటున్న బాబువంక గుడ్లప్పగించి చూస్తూ కూచుంది చిన్నక్క.

"మా, నేను స్కూలుకు బోతున్నా'' అంటూ చినసామి యింటికేసి దౌడుతీసాడు బాబు. ★